

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శుక్రవారం, 07 మార్చి 2025



## నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ శాసనసభ్యుల సంతకాలు

శతఘ్ని న్యూస్: ఎమ్మెల్సీ జనసేన అభ్యర్థిగా నాగబాబు గారు నామినేషన్ దాఖలుకి అవసరమైన పత్రాలు సిద్ధం చేస్తున్నారు. నాగబాబు గారి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది శాసనసభ్యులు సంతకాలు చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, శ్రీమతి లోకం నాగ మాధవి, ఆరణి శ్రీనివాసులు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, అరవ శ్రీధర్, బత్తుల బలరామకృష్ణ, పంతం నానాజీ సంతకాలు చేశారు.



## 7వ తేదీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న కె.నాగబాబు

శతఘ్ని న్యూస్: శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా కె.నాగబాబు గారు శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలకు అనుగుణంగా నామినేషన్ దాఖలుకు అవసరమైన పత్రాలను పార్టీ కార్యాలయంలో సిద్ధం చేశారు. శ్రీ నాగబాబు గారి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది శాసనసభ్యులు సంతకాలు చేశారు.

## రాజకీయాలు ఎవడి జాగీరు కాదు జగన్ రెడ్డి: ఎన్. శంకర్ గౌడ్



శతఘ్ని న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు బుధవారం జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఏరకంగా విమర్శించారో ఆ విమర్శని జనసేన తెలంగాణ తరుపున ఖండిస్తున్నాం అని తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ ఎన్. శంకర్ గౌడ్ పేర్కొన్నారు. మీడియా ముఖంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు ఎవడి జాగీర్ కాదు.. రాజకీయాలలో ప్రజాసేవ చెయ్యటానికి కష్టపడి జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఎం.ఎల్.ఏ అయ్యారు. మీ లాగా మీ తండ్రి రాజకీయ వారసత్వం తీసుకొని ఎం.ఎల్.ఏ కాలేదని గుర్తు పెట్టు కోవాలి జగన్ మోహన్ రెడ్డి గారు. మీరు ఏదైతే విమర్శించారో కార్పొరేటర్ కి ఎక్కువ ఎం.ఎల్.ఏ కి తక్కువ అని.. నేను మీకు చెపుతున్నా మీరు చంచలగూడ జైల్లో ఉన్న పదహారునెలలు మీ పరిస్థితి ఎందో గుర్తుతెచ్చుకోండి, అదేవిధంగా రాజకీయాలు అంటే డబ్బు సంపాదించటం కాదు, మాలాంటి వ్యక్తులని రాజకీయాల్లోకి తీసుకొచ్చి ఈస్థాయికి తీసుకొచ్చిన జనసేన అధినేత వెంట కోట్లాది జనాలు ఉన్నారు. నీవెంట ఉన్నవాళ్ళు అంతా డబ్బు సంపాదించి వ్యవస్థని చిన్నా భిన్నం చేసే వ్యక్తులు. ఈరోజు జనసేనాని వెంట లక్షల జనం వస్తున్నారంటే మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రతి ఒక్కరిని గుర్తించి ఈస్థాయికి తీసుకు వచ్చారు. ఎస్ సి. ఎస్.టి, బి.సి, మైనారిటీలను ఆదరించి జనసేన పార్టీ అడుగు జాడల్లో నడవటానికి కంకణం కట్టుకుని ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ లో జెండా ఎగరవెయ్యటం జరిగింది. అది ఒక్కసారి నువ్వు గుర్తు చేసుకో.. డబ్బు, పలుకుబడి, అధికారం ఉన్ననిన్ను ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు తరిమి తరిమి కొట్టడం జరిగింది. అయినా నీకు బుద్ధి రాలేదు. ఈరోజు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిని నువ్వు ఏరకంగా అయితే మాట్లాడావో అభాషని ఇమీడియట్ గా విరమించు కోవాలి. ఎందుకంటే నువ్వు అతి త్వరలో చెంచల గూడ జైల్ నుంచి తీహార్ జైల్ కి వెళ్లే రోజులు దగ్గరపడ్డాయి. ఎందుకంటే కేవలం పదకొండు సీట్లు వచ్చినా గానీ నీ అహం, అహంకారం తగ్గలేదంటే, ప్రజల సొమ్ముని దోచుకున్నావు కాబట్టి, ఆయొక్క అహంకారంతో మాట్లాడుతున్నావ్. రాజకీయాలు మిజాగిరి కాదు. వ్యవస్థలో ఎవరైనా రాజకీయాలలోకి రావచ్చు, ఎం.ఎల్.ఏ, ఎంపిలు కావచ్చు. కానీ మీ కుటుంబాలకి మాత్రమే రాజకీయాలు చేసే దమ్ము, ధైర్యం ఉన్నట్టు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఈవిధంగా విమర్శించి మామనోభావాలను దెబ్బతియ్యొద్దని జగన్ మోహన్ రెడ్డి గారిని నేను హెచ్చరిస్తున్నాను. ఎందుకంటే నువ్వు పదకొండు సీట్లకు మాత్రమే పరిమితమైన వ్యక్తివి. నువ్వు గతంలో ఏదైతే భాష నువ్వు మాట్లాడి నందుకే నీకు ఈగతి పట్టింది. ఇలాగే మాట్లాడుతూ పోతే రాబోయే రోజుల్లో నీన్ను ఒక్కసిటుకి కూడా పరిమితం కానివ్వరు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం. ఎందుకంటే నువ్వు పెట్టుకున్నది ప్రజా బలమున్న, గళమున్న వ్యక్తితో అని నేను తీవ్రంగా హెచ్చరిస్తున్నా.. రాజకీయాలకు డబ్బు పనిచెయ్యదు. నువ్వు అడ్డంగా సంపాదించిన డబ్బుని అడ్డం పెట్టుకొని అహంకారంతో తప్పుడు రాజకీయాలు చెయ్యకు. రాజకీయాల్లోకి మరి ఏ వ్యక్తులు కూడా రాకూడదనే ఆలోచనలో ఉన్నావ్. కానీ రోజులు మారాయి తరాలు మారాయి, ఈరోజు జనసేనాని పవన్ కళ్యాణ్ గారికి యువరక్తం తోడైంది. అది నువ్వు గుర్తు పెట్టుకోవాలని, మరొక్కసారి హెచ్చరిస్తూ సెలవు తీసుకుంటున్నానని శంకర్ గౌడ్ తెలిపారు.

## జగన్ చంచలగూడకి ఎక్కువ.. అండమాన్ తక్కువ: ఆకేపాటి సుభాషిని




శతఘ్ని న్యూస్: తిరుపతి, బుధవారం జగన్మోహన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తప్పుబడుతూ.. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని తిరుపతిలో గురువారం వీరమహిళలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మాటలు కుళాయిల వద్ద మహిళలు మాట్లాడేలా ఉన్నాయని, మా అధినేత పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యేకి తక్కువ, కార్పొరేటర్ కు తక్కువ అనడం చూస్తుంటే జగన్ రెడ్డికి మతిభ్రమించినట్లు ఉందని ఆమె విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చంచలగూడకి ఎక్కువ.. అండమాన్ కి తక్కువని, ఉప్పల్ బాలుకి ఎక్కువ.. కే.ఏ పాల్ కు తక్కువని, శ్రీ రెడ్డికి ఎక్కువ.. రోజా రెడ్డికి తక్కువ అని జగన్ పై ఆమె మండిపడ్డారు. మీ నాన్న అనే పేరు లేకపోతే నువ్వు బఠానీలు అమ్ముకునే దానికి కూడా పనికి రావని, జగన్ కి ఉన్న 11 మందిని తీసుకొని ముందు అసెంబ్లీకి వచ్చి అక్కడ మీ ఏడుపులు ఏడవాలన్నారు. మరొకసారి మా పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే గాలిలో కలిసి పోతావని, ఒకసారి పాతాళానికి తొక్కుతానని చెప్పి మిమ్మల్ని 11 మందికి పరిమితం చేసిన విషయం ఆమె గుర్తు చేశారు. ఇలానే మాట్లాడితే ఈసారి మా అధినేత మీకు ఒక్క సీటు కూడా రాకుండా చేస్తారని అమే జోస్యం చెప్పారు. ఈ మీడియా సమావేశంలో.. వంశీ, దుర్గ, మధులత, జయంతి, శిరీష, శాంతీ, ఆది తదితరులు పాల్గొన్నారు.

## వినుత కోటా సమక్షంలో జనసేనలో చేరిన రిటైర్డ్ తాసీల్దారు చిట్టతూరు చంద్రశేఖర్ రావు



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, రిటైర్డ్ తాసీల్దారు చిట్టతూరు చంద్రశేఖర్ రావు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జన సేన పార్టీ నాయకులు కొట్టిడి మదు శేఖర్ ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన చంద్రశేఖర్ రావుకి శ్రీకాళహస్తి పట్టణంలోని నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో శ్రీమతి వినుత కోటా జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూలో ఎమ్మార్వోగా ఉన్న అనుభవంతో పార్టీ బలోపేతానికి, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చంద్రశేఖర్ రావు తెలిపారు. తాసీల్దారుగా పనిచేసిన అనుభం ఉన్న వారు పార్టీలో చేరడం శ్రీకాళహస్తిలో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని వినుత సంతోషాన్ని వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, తొట్టంబేడు ఇంఛార్జి పేట చంద్రశేఖర్, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు లక్ష్మి, రాజ్యలక్ష్మి, వెంకట రమణ యాదవ్, దుమ్ము రాయల్, తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025







## రణస్థలంలో జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల, జనసేన పార్టీ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్ తో ఘనవిజయం సాధించిన తర్వాత జరుపుకునే మొట్టమొదటి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈ సంవత్సరం ఓ ఉత్సవంలా జరిపించాలని అధినేత, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మరియు పార్టీ పెద్దల నిర్ణయం. అందులో భాగంగా ఆవిర్భావ సభ విజయవంతం కోసం ఎచ్చెర్ల నియోజకవర్గం నుండి ఇంచార్జ్ విశ్వక్సేన్ ఆధ్వర్యంలో నేడు రణస్థలం దేవిశ్రీ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా "జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం" నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రియతమ డా విశ్వక్సేన్ ఆవిర్భావ సభ విజయవంతం చేయడంపై శ్రేణులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అనంతరం 'జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం" పోస్టర్ ను జనసేన శ్రేణులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు అర్జున్ భూపతి, రణస్థలం మండల అధ్యక్షులు బస్వా గోవింద్ రెడ్డి, ఎచ్చెర్ల మండల అధ్యక్షులు తమ్మినేని శ్రీను, జిల్లా కార్యదర్శులు వడ్డాది శ్రీను, బొంతు విజయ్ కుమార్, తళబత్తుల పైడిరాజు, దాసరి బలరాం, మండల నాయకులు, పంచాయతీ జనసేన నాయకులు, వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన 1 2వ వార్షికోత్సవ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఆదేశాల మేరకు గురువారం నిడదవోలు మంత్రి వారి కార్యాలయం నందు జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలకు సంబంధించి రాజమండ్రి పార్లమెంట్ సమన్వయకర్త యర్నాగుల శ్రీనివాసరావు అధ్యక్షతన మార్చి 14న పిఠాపురం దగ్గర చిత్రాడ గ్రామంలో జరగబోవు బహిరంగ సభకు సంబంధించిన సన్నాహక ఏర్పాట్ల గూర్చి మరియు కార్యచరణ ప్రణాళిక గూర్చి నిడదవోలు నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మరియు జనసేన పార్టీ 12వ వార్షికోత్సవ ఆవిర్భావ సభ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా కార్యదర్సులు, జిల్లా సంయుక్త కార్యదర్శిలు, మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, నిడదవోలు పట్టణ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ అధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.



## సైకో జగన్ నోరు అదుపులో పెట్టుకో

★సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బోబ్బేపల్లి సురేష్ నాయుడు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, జనసేన పార్టీ సమన్వయకర్త బోబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం పవన్ కళ్యాణ్ పై జగన్ విమర్శలు ఖండిస్తూ జగన్ దిష్టిబొమ్మని తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా బోబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సైకో జగన్ చిప్ప కూటికి ఎక్కువ.. బొచ్చు కూటికి తక్కువ, కోడి కత్తికి ఎక్కువ.. గొడ్డలి పోటుకి తక్కువ, గులకరాయికి ఎక్కువ.. బండరాయికి తక్కువ, తెలుగు చదవడానికి ఎక్కువ.. ఇంగ్లీషు మాట్లాడడానికి తక్కువ, బెయిల్ కి ఎక్కువ.. జైలుకి తక్కువ, అభివృద్ధికి తక్కువ.. అవినీతికి ఎక్కువ, సంస్కారానికి తక్కువ.. సవట మాటలకు ఎక్కువ. జగన్ పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడే అర్హత స్థాయి నీకు లేదు అమాయకులైన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నువ్వేదో ఉద్ధరిస్తావని ఒకసారి అవకాశం కల్పించారు. మళ్లీ మళ్లీ నిన్ను నమ్మే పరిస్థితి లేదు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా నీకు సిగ్గు రాలేదు. నీ కార్యకర్తలకి, నీ నాయకులకి నోరు అదుపులో లేదు కాబట్టే ఒక్కొక్కరిగా ఊచలు లెక్కపెడుతున్నారు. త్వరలోనే నువ్వు కూడా ఊచలు లెక్కబెట్టే సమయం ఆసన్నమైంది. ప్రజలు బుద్ధి చెప్పినా నీకు ఇంకా సిగ్గు రాలేదు. ఇంకెప్పుడూ తెలుసుకుంటావు జగన్ తెలుసుకున్న ఉపయోగం లేదు నీకు. రాష్ట్రవ్యాప్తంగా నీ దిష్టిబొమ్మలు మాత్రమే తగలబెట్టారు ఇకనుంచి జనాల్లోకి కూడా రాలేవు జగన్ గుర్తుపెట్టుకో. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల నాయకులు అశోక్, ఏలికం గిరీష్, మస్తాన్, సుమన్, కిషోర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల విజయానికి గుర్తు 1 2వ జనసేన ఆవిర్భావ విజయోత్సవ సభ

★చిల్లకూరు మండలం తమ్మినపట్నంలో జనసేన జెండా ఆవిష్కరణ

★ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి కష్టసమయాల్లో పార్టీకి తోడు ఉంటూ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు పవన్ కళ్యాణ్ వెన్నంటి నడచిన జనసైనికులంతా చిత్రాడ పిఠాపురంలో జరిగే ఆవిర్భావ సభకు తరలి రావాలని ఆ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. చిల్లకూరు మండలం తమ్మినపత్నం గ్రామంలో నాయకులు శివాజీ, రవి, మహేష్ ఆధ్వర్యంలో గురువారం జనసేన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి గ్రామస్థాయిలో కష్టపడ్డ ప్రతి ఒక్కరూ మార్చి 14న జరిగే ఆవిర్భవ సభకు విజయోత్సవంతో హాజరు కావాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామనీ తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను అలాగే డిప్యూటీ సి.ఎంగా పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికీ తెలియచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పి.ఓ.సి మోహన్ మాట్లాడుతూ ఆవిర్భావ సభకు వచ్చే కార్యకర్తల వివరాలు, వాహన సదుపాయాలపై మండల నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో చిన్న జనసేన, నాయకులు క్రాంతి, కార్తీక్, సునీల్, సుధీర్, శ్రీనివాసులు, మధు, సాయి కిరణ్, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, నాగుర్, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం స్థాయి వ్యక్తిని కార్పొరేటర్ తో పోల్చడం జగన్ అవివేకం: సామంచి శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ గురువారం తిరుపతి ప్రస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి అసలేమైందని, ఆయన మానసిక స్థితిపై వైద్య పరీక్షలు చేయించుకోవాలి, అధికారంలో ఉన్నప్పుడు అందరిని మోసం చేసి ప్యాలెస్ కు పరిమితమై పరదాల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకొన్న తానేం చేశారో గుర్తు చేసుకోవాలాన్నారు. తనను వీడి వెళ్ళిపోతున్న ఎమ్మెల్యేలను, కార్పొరేటర్లను బ్రతిమాలుతున్న జగన్.. డిప్యూటీ సీఎం స్థాయి వ్యక్తిని కార్పొరేటర్ తో పోల్చడం అవివేకం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించి సర్పంచులకు నిధులు ఇచ్చి, విధులు ఇచ్చి ఆదర్శ రాజకీయ నేతగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ ని జగన్మోహన్ రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొనగంటి భాస్కర్, వరప్రసాద్, నవీన్ కూమార్ రెడ్డి, డాక్టర్ శ్రీహరిరావు, దీపక్ యాదవ్, నవీన్ రాయల్, ప్రసాద్, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025






## హలో వి.ఆర్.పురం ఛలో పిఠాపురం

శతఘ్ని న్యూస్: మార్చి 14వ తేదీ జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ సందర్భంగా జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొలిశెట్టి సత్యనారాయణ, ఆదినారాయణ పాల్గొని జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది. బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. జనసేన పార్టీ అవతరించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎన్నో అవమానాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని రెండు చోట్ల ఓడిపోయినా అధైర్యపడకుండా ప్రజల మధ్యన తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన పవన్ కళ్యాణ్ గారి కష్టానికి రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఒక్కసారిగా జనసేన వైపు చూసే విధంగా పోటీ చేసిన 21 స్థానాల్లో పూర్తిగా విజయం సాధించి ఘనంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అందరూ ఐక్యమై మన నాయకుడు పవన్ కళ్యాణ్ గారికి తోడుగా నిలవాలని అందరూ ఐక్యతతో పిఠాపురంలో జరగబోయే సభలు విజయవంతం చేయాలని కోరడం జరిగింది. పి. ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో అవకాశాలు వస్తాయని వ్యవస్థలో మార్పు రావాలంటే జనసైనికుల వలనే సాధ్యమని అన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య మరియు మరికొన్ని సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, వి ఆర్ పురం మండలం ఉపాధ్యక్షురాలు వాగులు ప్రమీల రాణి, కూనవరం మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్, చింతూరు మండల అధ్యక్షులు మడివి రాజు, కూనవరం సర్పంచ్ మల్లపల్లి హేమంత్ గాంధీ, కూనవరం వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, రాగల సురేష్, వి ఆర్ పురం మండల ప్రధాన కార్యదర్శి కోట్ల మోహన్ రెడ్డి, కార్యదర్శి బాగుల అంజనరావు, ములకాల కిషోర్ కుమార్, కోట్ల విజయరామరాజు, ముంజపు సాయిరాం, కనుగుల శ్రీనివాస్ రెడ్డి, పెడపెట్ల పవన్ కళ్యాణ్, చోడే గంగాధర్, మాదిరెడ్డి భూషణం, ముంజపు శ్రీరామ్, కెచ్చల పోసిరెడ్డి, ముత్యాల దుర్గాప్రసాద్, శ్రీరామ్, పవన్, అందెల శ్రీరామ్ మూర్తిరెడ్డి, కోట్ల రాజిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కి ఘన స్వాగతం



శతఘ్ని న్యూస్: ఢిల్లీ ప్రయాణం అనంతరం తిరిగి రాజమహేంద్రవరం విమానాశ్రయం కు చేరుకున్న ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ కి కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఉదయ్ శ్రీనివాస్ వారిని ఆప్యాయత పలకరించి నా విజయంలో భాగస్వాములైనారు మీరు అని చిరునవ్వుతో పలకరించారు. మార్చి 14వ తారీఖున జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి కాలర్ ఎగరేసి పండుగ జరుపుకుందాం మీరు ముందుగా పిఠాపురానికి రావాలని కోరడం జరిగింది. జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగుమళ్ళ స్వామి, జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ, జనసేన పార్టీ కొవ్వూరు మండల ప్రధాన కార్యదర్శి మైగాపుల బాలకృష్ణ, ఎంపీ ఉదయ శ్రీనివాస్ కి ఘన స్వాగతం పలికారు.

## వైఎస్సార్ లేకపోతే నువ్వు ఎవరు జగన్మోహన్ రెడ్డీ.?

**జగన్ వార్డ్ మెంబర్కి ఎక్కువ.. సర్పంచ్ కి తక్కువ – రాజా రెడ్డి**



శతఘ్ని న్యూస్: తిరుపతి, తన తండ్రి ముఖ్యమంత్రి పదవి చేపట్టాకే ప్రజాప్రతినిధిగా జగన్మోహన్ రెడ్డి ఎన్నికైయ్యారన్న వాస్తవాన్ని మరిచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శించడం తగదని జనసేన తిరుపతి నగర అధ్యక్షులు రాజా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు రాజా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా కావాలని జగన్మోహన్ రెడ్డి పదే పదే అడుక్కోవడం ఆయన పదవీ కాంక్షకు నిదర్శనమన్నారు. తొలిసారి ఎమ్మెల్యే అయిన పవన్ కళ్యాణ్ నిబంధనలు గుర్తు చేస్తే పరదాల రెడ్డి ఫ్రస్టేషన్ లో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. పవన్ కళ్యాణ్ కార్పోరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువన్న జగన్మోహన్ రెడ్డి వార్డు మెంబర్ కు ఎక్కువ సర్పంచ్ కు తక్కువని ఆయన ఎద్దేవా చేశారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్లు వైఎస్సార్ పేరు చెప్పుకుని జగన్మోహన్ రెడ్డి ఎంపి, ఎమ్మెల్యే, సొంత పార్టీ ఏర్పాటు చేసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ విలాసవంతమైన జీవితాన్ని వదిలి రాష్ట్ర ప్రజల కోసం పదేళ్ళు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిలిచిన నాయకుడని రాజారెడ్డి చెప్పుకొచ్చారు. జగన్మోహన్ రెడ్డి పేరు చెబితే 11 సిబిఐ కేసులు, కోడికత్తి, గొడ్డలి పోటు గుర్తుకు వస్తాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న వ్యక్తి మా పవన్ కళ్యాణ్ అని, జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే గెలుస్తాడన్న గ్యారంటీ లేదన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. ఇకనైనా జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై అవాకులు చెవాకులు పేలడం మానుకోకపోతే జనశ్రేణులు తగిన బుద్ధి చెప్తారని రాజా రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు బాబ్జీ, కీర్తన, రాజేష్ ఆచారి, మునస్వామి, వెంకటేష్, రమేష్, పవన్, హేమంత్, జానకిరామి రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి జనసేన పార్టీ మండల కేంద్ర కార్యాలయంలో మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో పిఠాపురంలో మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ జరుగును కావున ఈ కార్యక్రమం సందర్భంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ చలో పిఠాపురం పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ములకలపల్లి మండలంలో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ గారి అభిమానులు పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావ సభకు వచ్చి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గరికే రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం, ఉపాధ్యక్షులు పొడిచేటి చెన్నారావు, సహాయ కార్యదర్శి బొక్క వెంకటేశ్వర్లు, ముఖ్య నాయకులు గద్దల రవి, గ్రామ కమిటీ నాయకుడు గోపగాని సాయి ప్రకాష్, కుంజ రాము, వీర మహిళలు తాణం కావ్య, సున్నం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ముసునూరు పోలీస్ స్టేషన్ నందు దువ్వాడ శ్రీనివాస్ పై పిర్యాదు

శతఘ్ని న్యూస్: నూజివీడు, జనసేన పార్టీ అధ్యక్షులు ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన దువ్వాడ శ్రీనివాస్ పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రాంతాలు పార్టీలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసే విధంగా మీడియా సమావేశంలో ఆయన వ్యాఖ్యలు మా మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని ముసునూరు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ని కలిసి వెంటనే చర్యలు తీసుకోవాలని సెంట్రల్ ఆంధ్ర కమిటి సభ్యులు నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు, టీడీపి యూనిట్ ఇంచార్జి రంగు శ్రీనివాస్, ముసునూరు మండల జనసేన ఉపాధ్యక్షులు బోట్ల నాగేంద్ర, మండల ప్రధాన కార్యదర్శులు వేట త్రినాధ్, చేబత్తిన విజయ్ కుమార్, గిరి గోపి, ఉప్పే నరేంద్ర, కేశవ, శివ తదితరులు కంప్లైంట్ చేయడం జరిగింది.







## జగన్ రెడ్డి నువ్వు ప్రతి నాయకుడికి ఎక్కువ, ప్రతిపక్ష నాయకుడికి తక్కువ: బాబు పాలూరు

శతఘ్ని న్యూస్: వైసిపి పార్టీ అనధికారిక అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి నోటి దురుసు తగ్గించుకుంటే మంచిది. ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం నిత్యం పరితపించే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోకపోతే, ఇప్పుడు మీరు మీ పార్టీ ఉన్న దయనీయమైన పరిస్థితి కంటే మరింత దారుణమైన స్థితికి చేరుకోవాల్సి వస్తుందని, మీరు అధికారంలో ఉన్నప్పుడు దోపిడీలు దౌర్జన్యాలుపై ఎక్కువ, రాష్ట్ర అభివృద్ధిపై తక్కువ ద్రృష్టి పెట్టారు కాబట్టే ప్రజలు మిమ్మల్ని మీ పార్టీని ఛీ కొట్టి మూల కూర్చోబెట్టారని, దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన పవన్ కళ్యాణ్ పై అనుచితంగా మాట్లాడితే ప్రజలు మిమ్మల్ని మరింత ఛీదరించుకోవాల్సి వస్తుందని జనసేన నాయకులు బాబు పాలూరు వైసిపి అనధికారిక అధ్యక్షుడు జగన్ రెడ్డికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, మరడాన రవి, శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జాని, ఉమ్మడి విజయనగరం జిల్లా కార్యదర్శులు గార గౌరీ శంకర్, గంట్యేడ స్వామి నాయుడు, పెంట శంకర్ రావు, బలిజిపేట మండల అధ్యక్షుడు బంకురు పోలినాయుడు, బొబ్బిలి జనసేన నాయకులు బెవర గణేష్, కనకాల శ్యామ్, చీమల సతీష్, దిబ్బ కళ్యాణ్, చింతాడ అనంత్, సూర్యనారాయణ, పైల ప్రసాద రావు, కర్రి మణికంఠ, జగదీష్, వీరమహిళలు గైనెడి రమ్య, భద్రగిరి సత్య తదితరులు పాల్గొన్నారు.



## ఏ స్థాయి లేని వ్యక్తి పవన్ కళ్యాణ్ స్థాయి గురించి మాట్లాడటమా: చొప్పా చంద్రశేఖర్



శతఘ్ని న్యూస్: అసలు మన రాష్ట్రంలో ఏ స్థాయి లేక బెంగళూరు ప్యాలెస్ లో తలదాచుకుంటూ నాకు ప్రతిపక్ష స్థాయి ఇవ్వాలని హైకోర్టు మెట్లు ఎక్కిన జగన్ రెడ్డి మా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని తూలనాడుతూ మాట్లాడడం జగన్ రెడ్డి అహంకారాన్ని ప్రజలకు తెలుపుతోంది. అసలు ఎవరి స్థాయి ఏంటి అనేది ప్రజలు తెలుసుకున్నారు కాబట్టి మిమ్మల్ని ఏ స్థాయిలో పెట్టాలో నిర్ణయం తీసుకున్నారు. అసలు జగన్ రెడ్డికి ఏమన్నా బుర్ర ఉందా కొద్దిగా అని ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆలోచిస్తున్నారు. సొంతంగా జనసేన పార్టీని నిర్మించుకున్న స్థాయి పవన్ కళ్యాణ్ ది. ఇతరులు శివకుమార్ అనే వ్యక్తి నిర్మించిన వైయస్సార్ సిపి పార్టీని కబ్జా చేసుకున్న స్థాయి జగన్ రెడ్డిది. అసలు ఏ పదవి లేకుండా 10 సంవత్సరములు పార్టీని నడిపి ప్రజల ఆదరణ పొంది పోటీ చేసిన అన్నిచోట్ల గెలిచి 100% స్ట్రైక్ రేట్ తో మన భారతదేశంలోనే ఏ పార్టీ కూడా సాధించని విజయాన్ని నెలకొలిపిన స్థాయి మా పవన్ కళ్యాణ్ ది. తండ్రి శవం ముందర ఉండగా పదవులకు పాకులాడిన స్థాయి మీది. తండ్రి మరణం బాబాయ్ హత్య ఇతర వలస నాయకులతో అధికారం తెచ్చుకున్న స్థాయి జగన్ రెడ్డిది. తన సొంత సంపాదనను ప్రజలకు ఆపద వచ్చినప్పుడల్ల ఉద్దానమైతేనేమి, కరోనా అయితేనేమి, కౌలు రైతుల కష్టాలైతేనేమి తన వంతుగా సాయం చేసిన స్థాయి పవన్ కళ్యాణ్ ది. తండ్రి పదవిని అడ్డం పెట్టుకొని కొంత మరల తాను ప్రజలను ఏమార్చి అధికారంలోకొచ్చి ప్రజల ఆస్తిని దోచుకునీ 33 కేసులతో ఆర్థికనేరాలు ఉన్న నేరగాళ్లస్థాయి జగన్ రెడ్డిది. ప్రజలు ఒక్క ఛాన్స్ అంటే అవకాశం ఇస్తే మన రాష్ట్రంకు రాజధాని లేకుండా చేశావు. ప్రాజెక్టుల నిర్మాణం జరగలేదు. ఉద్యోగస్తులకు మేలు జరగలేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రైతులకు వ్యవసాయ సహకారం లేదు కనీసం ఒక్క మీటర్ డ్రిప్ పైపు కూడా ఇవ్వలేని స్థాయి జగన్ రెడ్డిది. యువతతో గంజాయి వ్యాపారం చేయించిన స్థాయి జగన్ రెడ్డిది. రెవిన్యూ వ్యవస్థ నైతేనేమీ పోలీసు వ్యవస్థను అయితే నేమి విద్యావ్యవస్థ నైతేనేమీ ఆరోగ్య వ్యవస్థ నైతేనేమే అన్నింటిని సర్వనాశనం చేసిన స్థాయి జగన్ రెడ్డిది. ఫ్యాక్షన్ రాజకీయాలు, ప్రజాధనం దోపిడీ, హత్య రాజకీయాలు ఇవి జగన్ రెడ్డి స్థాయి. యువతను ప్రజాసేవకు ఉపయోగించుకుంటూ వారి యొక్క ఔన్నత్యాన్ని జనసేన పార్టీ ద్వారా ప్రజలకు దేశానికి తెలిపేస్థాయి పవన్ కళ్యాణ్ ది. అసలు లక్షల కోట్ల అధిపతి అయిన మీరు రాజకీయంలోకి రాకముందు గానీ రాజకీయంలో వచ్చిన తర్వాత గాని పిల్లికి బిక్షం కూడా వేయని మీరు స్థాయిల గురించి మాట్లాడుతుంటే... ప్రజల సొమ్మును ప్రజలకు పావలా ఇచ్చి ముప్పావల కాజేసిన మీరు కూడా మా పవన్ కళ్యాణ్ ని తూలనాడటం ఎలా ఉందంటే ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరుగుతాయి అన్న రీతిలో ఉందంటూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్ పత్రికా ముఖంగా తెలపడం జరిగింది.

## చరిత్రలో నిలిచే పోయేలా జనసేన ఆవిర్భావ సభ: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, పోరాటపటిమతో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్యాన్ని, ప్రజలని గౌరవిస్తూ తన సర్వస్వాన్ని ప్రజల కోసం ధారబోసిన మహోన్నత వ్యక్తి జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి శ్రీనివాసరావు(స్వాములు) ఆధ్వర్యంలో చీరాల జనసేన పార్టీ నూతన కార్యాలయ భవన శంఖుస్థాపన వేటపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభీష్టమే జనసేన లక్ష్యమని ఇందులో భాగంగానే భారతదేశంలోనే ఏ నేత, ఏ పార్టీ కూడా సాధించని 100శాతం స్ట్రైక్ రేట్ తో జనసేన ముందంజలో ఉందని వెల్లడించారు.

**జైలుకు బెయిల్‌కు మధ్య ఊగిసలాడే జగన్**

సమాజంలో పెరిగిపోతున్న అసమానతలు, దిగజారిపోతున్న ప్రజాస్వామ్య విలువలు చూసి విసుగెత్తి మండే గుండెల పోరాట స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని యువతలో, సమాజంలో మార్పే సంకల్పంగా జనసేన పార్టీ ప్రస్థానం మొదలైందని బాలాజి గుర్తు చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని, సేవా కార్యక్రమాల్లో జనసేన ముందంజలో ఉంటుందని తెలిపారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే స్థానం దక్కించుకుని రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నదని వెల్లడించారు. గత ఎన్నికల్లో ప్రజల తిరస్కారంతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా సాధించని పులివెందల ఎమ్మెల్యే వైఎస్ జగన్ తన అహంకారపూరితమైన మాటలతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. జైలుకి బెయిల్ కి మధ్య ఊగిసలాడే వ్యక్తి, జగన్ అని విమర్శించారు. పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని, జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చెయ్యాలని బాలాజి కోరారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట, బాపట్ల, రెపల్లే, పొన్నూరు జనసేన పార్టీ ఇన్‌చార్జులు తోట రాజారమేష్, శ్రీమన్నారాయణ, ఇక్కుర్తి శ్రీనివాసురావు, బాబు, పార్టీ ఆవిర్భావసభ బాపట్ల పార్లమెంట్ కమిటీ ఇన్‌చార్జి వడ్డాన మార్కొండేయులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, గురువారం కొమరగిరిపట్నం సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో అమలాపురం జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ, లింగోలు పండు, ఆర్.డి.ఎస్ ప్రసాద్, వాకపల్లి వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారిని దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది.



## రాజకీయాలు నీ జాగీరు కాదు జగన్ రెడ్డి: బాల్యం రాజేష్



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: 100 శాతం స్ట్రైక్ రేటుతో పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించి, 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉన్న పార్టీకి అధినేతగా ఉన్న మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారిని కార్పొరేటర్ కి ఎక్కువ – ఎమ్మెల్యేకి తక్కువ అని విమర్శించడం నీ నీచ రాజకీయాలకు నిదర్శనం జగన్ మోహన్ రెడ్డి. మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే అర్హత నీకు లేదు జగన్ రెడ్డి. నువ్వు వార్డు మెంబర్ కు ఎక్కువ – కార్పొరేటర్ కు తక్కువ. నువ్వు కోడి కత్తికి ఎక్కువ – గొడ్డలికి తక్కువ. నువ్వు అర డజన్ కు ఎక్కువ – డజన్ కు తక్కువ. హలో జగన్ రెడ్డి నువ్వు పరదాల వెనుక తిరగడం ఎక్కువ – ప్రజల్లో తిరగడం తక్కువ. నువ్వు అన్యాయానికి ఎక్కువ – న్యాయానికి తక్కువ. జగన్ రెడ్డి నువ్వు ఇక నుండి రాజకీయాల్లో హుందాతనంతో ప్రవర్తిస్తే నీకే మంచిది. పద్ధతిగా మాట్లాడితే నీ పార్టీకి మంచిది. లేదంటే నిన్ను రాజకీయంగా సమాధి చేయడం తప్పదు. రాష్ట్ర ప్రజలతోపాటు నీ సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా నిన్ను అసహ్యించుకునే స్థాయికి నువ్వు దిగజారావు. రాజకీయాల్లో ఇక నుండి అయినా నువ్వు పద్ధతిగా న్యాయబద్ధంగా ప్రవర్తిస్తే మంచిది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025


## జగన్ రెడ్డి.. పిచ్చి ప్రేలాపన మానుకో: గురాన అయ్యలు



శతఘ్ని న్యూస్: విజయనగరం, వైకాపా అధ్యక్షుడు జగన్ రెడ్డి పిచ్చి ప్రేలాపన మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జనసేన నేతలు గురాన అయ్యలు, ఆదాడమోహన్ రావులు హెచ్చరించారు. గురువారం గురాన అయ్యలు కార్యాలయంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ జనసేన జెండా మోసి గెలుపు కోసం కృషిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడానికి పండగలా పిఠాపురంలో ఈనెల 14న నిర్వహించే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యాలను ఈ సందర్భంగా ఖండించారు. వైఎస్ జగన్ మతిస్థిమితం కోల్పోయి ప్రజాస్వామ్య విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. 11 సీట్లే రావడంతో జగన్ మతిస్థిమితం కోల్పోయారన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని స్థితిలో నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని, జగన్‌కు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసమైనా శాసన సభకు వచ్చి మాట్లాడలేని దద్దమ్మ జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. జగన్ తీరు మారకుంటే తీవ్రస్థాయిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. జగన్ ఇంటిని ముట్టడించే పరిస్థితిని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నేతలు, జనసైనికులు పాల్గొన్నారు.







## ఏ.కే.యూ నందు యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ




**కార్యక్రమంలో పాల్గొన్న వి.సి, రిజిస్ట్రార్ తదితరులు**

శతఘ్ని న్యూస్: కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిపాలనా భవనం ముందు ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోస్టర్ ను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి గురువారం లాంఛనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువతీ యువకుల భాగస్వామ్యం ఎంతో అవసరమని, మారిన కాలానికి అనుగుణంగా యువత తమ మేధా సంపత్తితో భారతావనిని ప్రపంచంలోని అన్ని దేశాల కంటే ప్రతి రంగంలోనూ ముందుకు తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత యూత్ పార్లమెంట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్ లో ముందుకు సాగాలని, నేడు దేశానికి యువత అవసరం ఎంతో ఉందని, ప్రకాశం జిల్లాలోని యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు పేర్కొన్నారు. విక్రమ సింహపురి యూనివర్శిటీ నందు జరిగే యూత్ పార్లమెంట్ పోటీలలో 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఉన్నటువంటి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో గల యువత పాల్గొనవచ్చునని, అయితే ఈ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన యువతీ యువకులు ముందుగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మై భారత్ పోర్టల్ నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అదే విధంగా ఒక్క నిమిషం కాలం నిడివి కలిగిన “వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ ” అనే అంశం పైన వీడియో తీసి మార్చి 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటలలోపు అప్లోడ్ చేయాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ యువతీ యువకులకు సూచించారు. యూత్ పార్లమెంట్ పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ విద్యార్థులు, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన యువతీ యువకులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి దేశ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనే విధంగా సమాయత్తం కావాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ కమల్ షా,సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా ఈత ముక్కల, జాస్మిన్ తోబాటు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఏకేయూ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025





## జంగారెడ్డిగూడెంలో జనసేన ఆవిర్భావ సభ సన్నాహక ఆత్మీయ సమావేశం




శతఘ్ని న్యూస్: జంగారెడ్డిగూడెం, జనసేన అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో పార్టీ పెట్టి 12 సంవత్సరాలు తరువాత, నేడు అధికారంలో భాగం పంచుకుంటూ ఒక పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా ఏర్పడిన తరువాత, మార్చి 14 వ తేదీన పిఠాపురంలోని చిత్రాడలో జరగబోయే ఈ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవానికి జనసేన పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త వేడుకల్లో పాల్గొనే విధంగా పార్టీ ఏర్పాటు చేయబడిందని, జన చైతన్యమే జనసేన ఆశయమనీ, దగాపడ్డ పేదల పక్షాన నిలిచి, వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందని ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. గురువారం జంగారెడ్డిగూడెంలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల నాయకులతో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో దండమూడి కళ్యాణ మండపం హాలు నందు నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి, గన్నవరం సమన్వయకర్త కరాటం సాయి, అధికార ప్రతినిధి గద్దమణుగు రవి కుమార్, చింతలపూడి జనసేన ఇంచార్జీ మేకా ఈశ్వరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పిఠాపురంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభ ప్రతి ఒక్కరికి పండుగ రోజనీ, ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి జనసైనికుడు, వీర మహిళలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. జనసేన పార్టీ ఆవిర్భావమే ఒక ప్రభంజనమని, జనసేన ప్రయాణం ఒక ప్రేరణ అని రెడ్డి అప్పలనాయుడు అభివర్ణించారు. ప్రత్యర్థుల విమర్శలను, ఇబ్బందులను సైతం లెక్క చేయక నిలబడి, కలబడి 100% విజయబావుట ఎగరవేసిన పార్టీ జనసేన పార్టీ అని పేర్కొన్నారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కదిలే లక్షలాదిమంది సైన్యం జనసేన పార్టీ సొంతమని ఆయన వెల్లడించారు.. ప్రజలకు కల్లబొల్లి కథలు చెప్పి మోసగించే నేతలను జనసేన నాయకులు నిలదీశారని, ప్రతి సమస్యలపై జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతానికి 254 మందితో వేసిన 14 కమిటీలు ప్రజల్లోకి వెళ్తున్నాయని తెలిపారు. పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసి మరోసారి జనసేన పార్టీ శక్తిని దేశానికి చాటుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట కృష్ణాపురం మీదుగా ద్వారకా తిరుమల బస్సు సర్వీసు పునరుద్ధరణ



శతఘ్ని న్యూస్: ఏలూరులో, ఆర్టీసీని లాభాలబాటలో పయనింపచేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. అదే ఆలోచనతో ఆర్టీసీలో వివిధ నామినేటెడ్ పదవుల్ని భర్తీచేయడం జరిగిందన్నారు. ఏలూరు నుండి ద్వారకాతిరుమల కొండపైకి వయా వెంకట కృష్ణాపురం మీదుగా నూతన పల్లెవెలుగు బస్సు సర్వీసును ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ప్రారంభించారు. ఏలూరులోని కొత్త బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో రిబ్బన్ కట్ చేసి సర్వీసును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా ఆర్టీసీని లాభాలబాటలో నడిపేందుకు ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రయాణికులకు ఉపయుక్తంగా ఉండేలా ఇప్పటికే అనేక నూతన బస్సులు, స్లీపర్ కోచ్‌లు అందుబాటులోకి తీసుకొచ్చామన్న ఎమ్మెల్యే చంటి, ఎన్నో ఏళ్ళక్రితం ఆగిపోయిన ఏలూరు నుండి వెంకట కృష్ణాపురం మీదుగా ద్వారకాతిరుమల సర్వీసును తిరిగి పునరుద్ధరించామన్నారు. ఆర్టీసి సేవల్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆర్టీసి జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రయాణీకులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆర్టీసి సేవలు ఎంతో కీలకంగా నిలుస్తున్నాయన్నారు. తాజాగా ద్వారకాతిరుమల కొండపైకి కూడా బస్సు సర్వీసులు అందుబాటులోకి రావడంతో అక్కడకు వెళ్ళే యాత్రికులకు ఈ నిర్ణయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి, ఏఎంటి జి.మురళి, ఎమ్ఎఫ్ ఐ.ప్రేమ్ కుమార్, బస్టాండ్ ఇంచార్జ్ కుమారి, పిఆర్‌ఓ నరసింహం, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికీ నా జీవితాంతం రుణపడి ఉంటాను: కిరణ్ రాయల్



శతఘ్ని న్యూస్: తిరుపతి: నేను ఏ తప్పు చేయలేదు అని కొంతమంది నమ్మారు అది చాలు, ఇది నాపై దాడి కాదు ఒక కులంపై దాడి. సామాన్యుడు రాజకీయాలు చేస్తే భరించలేరని రాజకీయంగా ధైర్యంగా పోరాటం చేసిందుకు 26 రోజులు మానసిక క్షోభకు గురిచేశారని కిరణ్ రాయల్ గురువారం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో తొక్కాలని చూశారని, నన్ను, నా కుటుంబాన్ని టార్గెట్ చేశారని, నేను జీవితకాలం రుణపడి ఉండేది ఇద్దరికేనని, మా అధినేత పవన్ కళ్యాణ్, రెండోది మీడియాకు అన్నారు. ఏ తప్పు చేయలేదని పవన్ కళ్యాణ్ కు తెలుసు కాబట్టే విచారణ చేయమన్నారని, తిరుపతిలో కాపులను టార్గెట్ చేశారన్నారు. అందుకే నా గొంతు నొక్కి అణగదొక్కే ప్రయత్నం చేశారని, నేనేతప్పు చేయలేదని కొందరు నమ్మారు అది చాలన్నారు. నేను మొండివాడిని కాబట్టే నిలదొక్కుకుని తప్పు చేయలేదని బయటకు వచ్చానని కిరణ్ స్పష్టం చేశారు. నాపై జరిగిన కుట్రలో ఉన్న వారందరి జాతకాలు నా వద్ద ఉన్నాయని, సాక్ష్యాలతో అన్నీ మా అధినేత పవన్ కళ్యాణ్ వద్ద ఉంచుతానన్నారు. లక్ష్మిరెడ్డితో ఉన్నది ఆర్థిక లావాదేవీలు మాత్రమేనని, ఒక మహిళను రాజకీయాల్లోకి లాగి అనేక రకాలుగా హింసకు గురి చేశారని కిరణ్ రాయల్ వాపోయారు.

## పిల్ల కార్యకర్తలా వ్యవహరిస్తున్నారు: కాకి శివకుమార్



శతఘ్ని న్యూస్: వైఎస్ జగన్ రెడ్డి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ని విమర్శించిన సంగతి తెలిసిందే అయితే గురువారం రోజున వెంకటాచలం మండల కేంద్రంలో ఉన్నటువంటి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ వెంకటాచలం మండల ప్రధాన కార్యదర్శి కాకి శివ కుమార్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నోటికి అదుపులేకుండా పోతుందన్నారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి కూర్చుని పెడితే సిగ్గు లేకుండా పిల్ల కార్యకర్తలా వ్యవహరిస్తున్నారు అన్నారు. పవన్ కళ్యాణ్ ని అనే స్థాయి జగన్ కి లేదు అని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతుంటే జగన్ మా అధినేత ఎదుగుదలను చూసి ఓర్వలేక అకసుతో మాట్లాడుతున్నాడు. ఇదే కొనసాగితే ఆయన తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారు అని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీకి పోయి ప్రజల సమస్యలు గురించి మాట్లాడాల్సింది పోయి అభివృద్ధిని పరుగులు పెట్టించే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ని అనడం, చేత కానీ మాటలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు అన్నోటి రవి, మండల నాయకులు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025






## పార్వతీపురంలో ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం

శతఘ్ని న్యూస్: పార్వతీపురం, మార్చ్ 14 వ తారీఖున జరగబోవు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయడం కోసం పార్వతీపురం నియోజకవర్గం సమన్వయకర్త ఆదాడ మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంపూరు గంగులయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయడం కోసం పార్వతీపురం నియోజకవర్గం నుంచి అదే విధంగా అరకు పార్లమెంట్ పరిధి నుంచి అత్యధిక ఎక్కువమంది క్రియాశీలక సభ్యులు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొనే విధంగా ప్రతి ఒక్క జనసేన నాయకులు, కార్యకర్తలు జనసైనికులు బాధ్యత తీసుకొని పనిచేయాలని, 11 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత అధికారంలోకి వచ్చి చేసుకుంటున్న ఆవిర్భావ సభని విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం సమన్వయకర్త నిమ్మక నిబ్రహం, కురుపాం సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు అరుకు పార్లమెంట్ వైస్ చైర్మన్ రెడ్డి కరుణ, సీతానగరం మండల అధ్యక్షుడు పాటి శ్రీను, బలిజిపేట మండల అధ్యక్షుడు బంకురు పోలినాయుడు, పార్వతిపురం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిన్నింటి జయకృష్ణ, పార్వతీపురం మాన్యం జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు, జనసైనికులు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

## చోదిమెళ్ల రోడ్డు ప్రమాద దుర్ఘటనపై రెడ్డి అప్పలనాయుడు తీవ్ర దిగ్భ్రాంతి



శతఘ్ని న్యూస్: హైదరాబాద్ నుండి అమలాపురం వెళుతున్న వెంకట రమణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం చోదిమెళ్ల బ్రిడ్జి వద్ద లారీని ఢీకొన్న దుర్ఘటన అత్యంత విషాదకరం. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆయన పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం తెల్లవారుజామున వెంకటరమణ ట్రావెల్స్ డ్రైవర్ యొక్క నిర్లక్ష్యం, కంట్రోల్ లో లేని డ్రైవింగ్ చేస్తూ, చొదిమెళ్ళ వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో దాదాపు 20 మందికి పైగా గాయాల పాలయ్యారు. నలుగురు మరణించారు. ఇంకా ఒకరిద్దరు సీరియస్ పరిస్థితుల్లో ఉన్నారని, ఇది చాలా బాధాకరం. ఇలాంటి సంఘటనలు చూసి చాలా దిగ్భ్రాంతికి గురయ్యామని, వెంకటరమణ ట్రావెల్స్ యాజమాన్యం పైన సీరియస్గా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా చనిపోయిన వ్యక్తులకు, గాయాల పాలైన వ్యక్తులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, పొలిమేర దాసు, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, జనసేన రవి, ఇద్దుం చిరంజీవి, పెరుమాళ్ళ జనార్ధన్ రావు తదితరులు ఉన్నారు.

## జగన్మోహన్ రెడ్డి నీతిలో తక్కువ, అవినీతిలో ఎక్కువ: విసినిగిరి




శతఘ్ని న్యూస్: చీపురుపల్లి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఈ రోజున జనసేన పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి నిప్పుల చెరిగిన చీపురుపల్లి జనసేన నేత విసినిగిరి శ్రీనివాసరావు. గత వైసీపీ ప్రభుత్వంలో నాయకులు అందరూ రాజకీయానికి తక్కువ, రౌడీయిజానికి ఎక్కువగా చేసినప్పుడు మీకు గుర్తు లేదా రెడ్డి అని ప్రశ్నించారు. గత పాలనలో మీరు చేసిన అక్రమాలకు అన్యాయాలకు దౌర్జన్యాలకు భూకబ్జాలకు ప్రజలందరినీ భయభ్రాంతులను చేసిన సంగతి మీకు తెలియదా.. అందుకనే మిమ్మల్ని "10 కి ఎక్కువ, 12 తక్కువ" చేసిన సంగతి మీకు గుర్తు లేదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మీరు మీ నాయకులు అవాక్కులు చవాక్కులు మానేసి ప్రభుత్వ విధానాలపై మాట్లాడాలని హితవు పలికారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేలకోట్లను దోచుకుని తండ్రి కరిష్మాతో పార్టీని పెట్టి రాజకీయం చేసిన నువ్వు, తన సొంత చరిష్మాతో రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి ప్రజలు అభిమానాన్ని పొంది 100% స్ట్రైక్ రేట్ తో గెలుపొందిన పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి నీకు లేదని హెచ్చరించారు. వైసిపి పార్టీని నమ్ముకుని అవాకులు పేలిన మీ నాయకులు పరిస్థితి జైలు గోడలకు పరిమితమవుతుంది. అతి త్వరలో మీ అవినీతి సామ్రాజ్యంలో అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరూ జైలు పక్షులు కాక తప్పదని, నీ నేర సామ్రాజ్యంలో నేరస్తులందరికీ ఈ ప్రజా ప్రభుత్వంలో శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రభుత్వ విధానాలపై పాలసీలపై తమ అభిప్రాయాలను వెలవిచ్చాలని లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలు మిమ్మల్ని సున్నాకి ఎక్కువ ఒకటి తక్కువ చేసే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్ల మండల పార్టీ అధ్యక్షులు యడ్ల సంతోష్, ఎచ్చెర్ల లక్ష్మి నాయుడు, కింతలి వాసుదేవరావు, పొట్నూరు త్రినాధరావు, సబ్బి సింహాచలం జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## మీరు ఎక్కడో లోటస్ పాండ్ లో రెస్ట్ తీసుకుంటే రాష్ట్రానికి మేలు: కుమార్

**పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డ పెనుకొండ జనసేన పార్టీ ఇంచార్జ్ కుమార్**



శతఘ్ని న్యూస్: ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద బుధవారం పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ని కార్పొరేటర్ కి ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు జగన్మోహన్ రెడ్డిని పెనుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నుండి తీవ్రంగా హెచ్చరిస్తున్నామని, ప్రజలు భారీ మెజార్టీ ఇస్తే పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే అయ్యారు. మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు వార్డ్ మెంబర్ కి ఎక్కువ సర్పంచు కు తక్కువ అని అనుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక పార్టీలో ఉన్న ఒక్కొక్కరు బయటికి వెళ్తుంటే మతిభ్రమించి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. అసలు వేరే వాళ్ళ పార్టీని లాక్కొని అధ్యక్షుడినని చెప్పుకునే మీలాంటి వారా పవన్ కళ్యాణ్ ని విమర్శించేది అని, పెనుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నుంచి హెచ్చరిస్తున్నామని, ఇలాంటి మాటలే మాట్లాడితే 150 నుంచి 11 కి వచ్చారు 11 నుంచి చివరికి మీరు కూడా అసెంబ్లీకి రాని విధంగా ప్రజలు బుద్ధి చెప్తారు. ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచి ఎలాగో అసెంబ్లీకి రారు. తర్వాత ఇంకా ఓటమితో ఇంట్లో ఉంటారు. గుర్తుపెట్టుకుని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే చాలా మంచిది. మీరు ఎక్కడో లోటస్ పాండ్ లో రెస్ట్ తీసుకుంటే రాష్ట్రానికి మేలు. ఇక్కడ రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల శ్రేయసుని కూటమి ప్రభుత్వం చూసుకుంటుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, పెనుకొండ మండల కన్వీనర్ మహేష్, సోమందేపల్లి మండల కన్వీనర్ జాబిఉల్లా, నియోజకవర్గ నాయకులు రాజేష్ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్ యువ నాయకులు హరి నాయక్, రవి, గంగాధర్, ఖాసీం, రమేష్, సోమందేపల్లి వెంకటేష్, మంజునాథ్ వీర మహిళలు శిరీష మరియు సుమిత్ర రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రవర్తన మీద మాకు అనుమానం కలుగుతుంది: కుంటిమద్ది జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా అద్భుతమైన పరిపాలన రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారు. మరి "కార్పొరేటర్ స్థాయి కంటే ఎక్కువ ఎమ్మెల్యే స్థాయి కంటే తక్కువ" ఎలా అవుతారో రాష్ట్ర ప్రజలకు వివరించగలరా? వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు.. అంటూ అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఎద్దేవా చేసారు. కేవలం పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తేనే నన్ను రాష్ట్ర ప్రజలు గుర్తింపునిస్తారనే స్థాయికి దిగజారి మాటలు మాట్లాడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మీ మానసిక ప్రవర్తన మీద మాకు అనుమానం కలుగుతుంది. ఎమ్మెల్యేగా గెలుపొంది మీరు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బాధ్యత మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కుంటి సాకులు చెబుతూ, అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల పక్షాన మాట్లాడకుండా, దొంగ చాటుగా తిరుగుతున్న జగన్మోహన్ రెడ్డి ఇంకా మీ మాయ మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మరు అని తెలుసుకోండి. మీ పాలనలో 2019 నుంచి 2024 వరకు సంక్షేమ పథకాలను భూతద్దంలో చూపుతూ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, సక్కగా బటన్ నొక్కుతున్నానని రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పుతూ అభూత కల్పన కల్పిస్తూ రాష్ట్ర సంపదని, ప్రకృతి వనరులను విధ్వంసం చేసి ప్రకృతి సంపదను, ప్రజల సంపదని దోచుకుంటూ, దౌర్జన్యాలు, విధ్వంసాలు, దోపిడీలు, కబ్జాలు చేస్తూ ఆర్థిక విధ్వంసానికి రాష్ట్రాన్ని గురిచేసింది మీరు కాదా జగన్మోహన్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ సాధ్యమైనంత త్వరగా నెరవేర్చే క్రమంలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను పురోగాభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వాన్ని నిందించడం ఎంతవరకు సభజంసం జగన్మోహన్ రెడ్డి. ఇక నీ మాయ మాటలు కల్లబొల్లి వేషాలు రాష్ట్ర ప్రజలు నమ్మరని తెలుసుకోండి. ఇప్పటికైనా సత్ప్రవర్తలతో మెలగండని హితవు పలికారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025




## "ఛలో పిఠాపురం" ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: రాయచోటి, గురువారం, మార్చి 14న పిఠాపురంలో నిర్వహించనున్న "ఛలో పిఠాపురం" మరియు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతంగా నిర్వహించేందుకు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మార్గదర్శకత్వం అందించేందుకు ఉమ్మడి కడప జిల్లా రాయచోటి నియోజకవర్గంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ హాజరై, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు "ఛలో పిఠాపురం" పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం జనసేన నాయకులు, కార్యకర్తలతో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ "ఛలో పిఠాపురం" కార్యక్రమం పార్టీ రాజకీయ ప్రస్థానంలో కీలకమైన ఘట్టమని, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం కు రాయచోటి నియోజకవర్గం నుంచి జనసైనికులు కార్యకర్తలు వీర మహిళలు పెద్ద ఎత్తులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ మరియు, రాయచోటి నియోజకవర్గం పిఓసి పటాన్ మరియు ఉమ్మడి కడప జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్ మరియు కడప నగర అధ్యక్షులు బోరెడ్డి నాగేంద్ర మరియు జనసైనికులు మరియు రాయచోటి నియోజకవర్గ జనసేన నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత నీకు ఎక్కడిది: వాసగిరి మణికంఠ



శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం, గుత్తి పట్టణం, స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గురువారం జనసేన నేత వాసగిరి మణికంఠ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి జనసేన నేతలు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజల తిరస్కారంతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా సాధించని పులివెందల ఎమ్మెల్యే వైయస్ జగన్ తన అహంకారపూరితమైన మాటలతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత నీకెక్కడిది అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జైలుకి బెయిల్ కి మధ్య ఊగిసలాడే వ్యక్తి, తల్లిని – చెల్లిని గౌరవించని అహంకారి, గత ఐదు సంవత్సరాల ఆయన నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడిన బుద్ధిరాని అహంకారి, గత పది సంవత్సరాలుగా తన అద్భుతమైనటువంటి పోరాటపటిమతో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్యాన్ని ప్రజలని గౌరవిస్తూ తన సర్వస్వాన్ని ప్రజల కోసం ధారబోసి ప్రజాభిమానంతో భారతదేశంలోనే ఏ నేత కూడా సాధించని 100% స్ట్రైక్ రేట్ తో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ను విమర్శించడం జగన్ అహంకారానికి నిదర్శనమని తీవ్ర స్థాయిలో ఖండించారు, 15 సంవత్సరాలు ప్రధానిగా ఉన్న ప్రపంచ శ్రేణి నాయకుడు భరతజాతి ముద్దుబిడ్డ నరేంద్ర మోదీ చేతనే ప్రత్యేక ప్రశంసలు అందుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్, కేవలం 9 నెలల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేస్తున్న అభివృద్ధికి, 13300 కు పైగా ఒకేరోజు నిర్వహించిన గ్రామసభలకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లోనే స్థానం సంపాదించి జాతీయస్థాయి నేతగా అనతి కాలంలోనే పేరు సంపాదించడాన్ని జీర్ణించుకోలేని పులివెందుల ఎమ్మెల్యే జగన్ మతి భ్రమించి మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలి, లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలు పూర్తిగా ఇంటికే పరిమితం చేస్తారని, ఇకనైనా పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రజల పక్షాన మాట్లాడాలని, లేకుంటే ఆ పదవికి రాజీనామా చేయాలని జనసేన నేతలు హితవు పలికారు. ఈ పాత్రికేయుల సమావేశంలో గుంతకల్ నియోజకవర్గం జనసేన బాధ్యుడు వాసగిరి మణికంఠ గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ సీనియర్ నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య, వెంకటపతి నాయుడు, గోరంట్ల నాగయ్య రాయల్, మిద్దె ఓబులేసు, రామాంజనేయులు, హసన్, గుజిరి రామంజి, అమర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపి ఉదయ్ శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: పిఠాపురం, మార్చి 14న పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం ఎస్. బి వెంచర్స్ లో అంగరంగ వైభవంగా జరగబోవుతున్న జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగంగా జరుగుతున్న ఏర్పాట్లను కాకినాడ లోక్ సభ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) పరిశీలించి పలు సూచనలు చేసారు.



## సన్యాసి నాయుడుకి ఉపాధిహామీ కూలీల విజ్ఞప్తి



శతఘ్ని న్యూస్: ఎస్.కోట, గురువారం తిమిడిలో జరుగుతున్న ఉపాధిహామీ మట్టిరోడ్ పనులు పరిశీలన కొరకు వెళ్లిన జనసేన నేత వబిన సన్యాసి నాయుడుకి కూలీలు 6వారాల పేమెంట్స్ బకాయిలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రెక్కాడితే గానీ డొక్కాడని మాకు ఇన్ని వారాలు పేమెంట్స్ పడకపోతే కుటుంబాలు పస్తులు ఉండాల్సి వస్తుందన్నారు. వెంటనే ఏ.పీ.ఓ. రమ్యని సంప్రదించిన సన్యాసి నాయుడు పేమెంట్స్ వేయించమని విజ్ఞప్తి చేశారు. సి.ఆర్.డి.ఏ నుండి క్రెడిట్ అవలేదని 10వ తేదీలోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ నిచ్చారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం: వబ్బిన సత్యనారాయణ

శతఘ్ని న్యూస్: శృంగవరపు కోట నియోజకవర్గం, కొత్తవలస మండలం జనసేన పార్టీ కార్యాలయము నందు గురువారం మార్చి 14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని, జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చెయ్యాలని వబ్బిన సత్యనారాయణ అన్నారు. అనంతరం శృంగవరపు కోట, కొత్తవలస మండలం నాయకులు, యువతతో కలిసి జనసేన నేత వబ్బిన సత్యనారాయణ, పిల్లా రామదుర్గ ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండలం నాయకులు పిల్లా రామదుర్గ, కొత్తవలస మండలం అధ్యక్షులు గాలి అప్పారావు, జిల్లా ప్రచార కార్యదర్శి మల్లువలస శ్రీను, కొత్తవలస మండల ప్రధాన కార్యదర్శిలు రాందాస్ కాశీ, బంధం సత్యనారాయణ, కార్యదర్శి అంగి కోటీశ్వరావు, జిన్నాల శ్రీను, గొంపా అప్పలనాయుడు, నాగేష్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025





## మదనపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం

**ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆవిర్భావ దినోత్సవ సభ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ అతికారి కృష్ణ**



శతఘ్ని న్యూస్: పిఠాపురంలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభ జరుగనున్న నేపథ్యంలో నాయకుల్ని, కార్యకర్తల్ని సమన్వయ పరిచేందుకు రాజంపేట పార్లమెంటు నియోజక వర్గాల పరిధిలో కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది. అందులో భాగంగా మదనపల్లెలోని శేషసాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజంపేట పార్లమెంటు సమన్వయ కర్త అతికారి కృష్ణకి మదనపల్లెలో అపూర్వ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో అతికారి కృష్ణ మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురంలో జరిగే ఆవిర్భావ సభకు కార్యకర్తలు నాయకులు వీరమహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు వర్గాలు విడనాడి ఏకతాటిపైకి వచ్చి పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. కష్టపడిన వారిని పార్టీ అధక్షులు పవన్ కళ్యాణ్ కచ్చితంగా గుర్తిస్తారని వారికి సముచిత స్థానం కల్పిస్తారని చెపుతూ మార్చి 14న జరిగే ఆవిర్భావ సభకు భారీగా జనసైనికులు నాయకులు వీరమహిళలు అభిమానులు తరలి రావాలని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సి.ఎం హోదాలో ప్రభుత్వంలో భాగమైన సందర్భంగా 12వ ఆవిర్భావ దినోత్సవ సభలో ఆయన ప్రసంగాన్ని అధ్యక్షుల వారి దిశానిర్దేశం అందరూ నేరుగా వినాలని కోరారు. అనంతరం ఛలో పిఠాపురం పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి, జిల్లా నాయకులు, నియోజకవర్గం, మండలాలలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

శతఘ్ని న్యూస్: పోలవరం శాసనసభ్యులు సిఫార్సు మేరకు లబ్ధిదారులకు సుమారు రూపాయలు 12,05,0000/– ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరు చేయడం జరిగింది. జనసేన పార్టీ మండల అధ్యక్షుల సమక్షంలో లబ్ధిదారులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చెక్కులందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదములు తెలిపారు. మా సిఫారసు మేరకు బడుగు బలహీన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత గా ఇప్పటివరకు మా నియోజకవర్గంలో సుమారు 70 చెక్కులు అందించడం జరిగిందని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చిర్రి బాలరాజు అన్నారు.



## జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

**ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ & జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకల కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్త చింతా సురేష్ బాబు, పత్తికొండ నియోజకవర్గ సమన్వయకర్త చిప్పగిరి రాజశేఖర్ పిలు**

శతఘ్ని న్యూస్: పత్తికొండ, ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పత్తికొండ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పత్తికొండ నియోజకవర్గ సమన్వయకర్త సి.రాజశేఖర్ ఆధ్వర్యంలో 06/03/2025 పత్తికొండ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించిన చింతా సురేష్ బాబు. ఈ సందర్భంగా చింతా సురేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలిసభ కావటంతో జనసైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. పత్తికొండ నియోజకవర్గంలోని 5 మండలముల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పిఠాపురం ఆవిర్భావ సభను జయప్రదం చేసేందుకు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పత్తికొండ నుంచి తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి/బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, జనసేన పార్టీ జిల్లా నాయకులు పి.బి.వి సుబ్బయ్య, రాయలసీమ జోన్– 2 కార్యక్రమాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు బోయ గోవింద్, ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యక్రమాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు క్రాంతి కుమార్, బాబ్జి, నాయకులు రామచంద్ర, ఇస్మాయిల్, వడ్డే వీరేష్, సోమపల్లి అశోక్, నాగార్జున, సుధాకర్ మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025




## పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదు

**జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు**



శతఘ్ని న్యూస్: నెల్లూరు, జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి లేదని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు విమర్శించారు. గురువారం నగరంలోని మాగుంట లే అవుట్ లో ఉన్న జనసేన నెల్లూరు నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. జగన్ చాలా రోజుల తర్వాత బయటకు వచ్చి నేను బ్రతికే ఉన్నానని మీడియా ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు 151 సీట్లు ఇచ్చి ముఖ్యమంత్రిని చేస్తే ప్రజలను విస్మరించారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. ఇలాంటి చరిత్ర రాష్ట్రంలో జగన్ తప్ప ఎవరికీ లేదన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు జగన్ కి 11 సీట్లు ఇచ్చినా అతనిలో ఇంకా మార్పు రాలేదని అన్నారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా మార్పు రాలేదన్నారు.

## జగన్ రెడ్డిపై ధ్వజమెత్తిన యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) నందు జనసేనపార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని నోటికొచ్చినట్టు మాట్లాడిన జగన్ రెడ్డికి మానసిక పరిస్థితి బాగోలేదు కాబట్టి గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు విమర్శించారు. జనసేన పార్టీ పోటీచేసిన ప్రతిచోట గెలిపించి వంద శాతం స్ట్రైక్ రేట్ ఉన్న నాయకులు పవన్ కళ్యాణ్ ని చూసి భయపడుతున్నారని అర్థమవుతుంది అని యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అడ్డదిడ్డంగా ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి దోచుకున్న డబ్బుతో అహంకారం గర్వం ఇంకా తగ్గలేదు. ఎన్నికలలో ప్రచారం చేసేటప్పుడు పవన్ కళ్యాణ్ బహిరంగంగా చెప్పారు నిన్ను అధఃపాతాలానికి తొక్కకపోతే నాపేరు పవన్ కళ్యాణ్ కాదని చెప్పి నేడు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. నువ్వు చర్లపల్లి జైలుకి ఎక్కువ తీహార్ జైలుకి తక్కువ అది తెలుసుకొని పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే బాగుంటుంది లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు నీకు తగిన బుద్ధి చెబుతారని యల్లటూరు శ్రీనివాస రాజు హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి డాక్టర్.కందుల ఆర్థిక సహాయం



శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణం, స్థానిక 31వ వార్డు కృష్ణా గార్డెన్స్ ప్రాంతంలో మృతి చెందిన కేసిబోయిన అప్పుల సూరి కుటుంబానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అపన్న హస్తం అందించారు. మృతుని భార్య శారదకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. మీకు ఎటువంటి కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు తాను ఎప్పుడూ అండగా ఉంటారని చెప్పారు. వార్డులో ప్రతి ప్రాంతానికి నేరుగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి సత్వరమే చొరవ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. తాను చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తుందని అన్నారు. తాను ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా తనను నేరుగా గాని లేదా ఫోన్ ద్వారా గాని సంప్రదించవచ్చని తెలిపారు. తాను ప్రజల మనిషినని, ప్రజల మంచి కోసం ఏదైనా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా, రాజేశ్వరి, ప్రియాంక, లక్ష్మి, ఆదిబాబు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో జగన్ దిష్టి బొమ్మ దహనం..!

శతఘ్ని న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై ఇష్టానికి మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని జగన్ కి ఆత్మకూరు నియోజవర్గ జనసేన నేతల మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జి నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు బస్టాండ్ సెంటర్ లో వై.ఎస్ జగన్ దిష్టి బొమ్మ దహనం చేసారు. ప్రతిపక్ష పార్టీ హోదా కోసం అడుక్కోవడం మానేసి ప్రజా సమస్యలపై జగన్ దృష్టి పెట్టాలి. అసెంబ్లీకి వచ్చి ఒక్కరోజు కూడా ఉండని జగన్ కి ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కనీసం 10% సీట్లు లేని పార్టీని ప్రతిపక్ష పార్టీగా గుర్తించాలని జగన విఫల యత్నం. ఓటమిని జీర్ణించుకోలేక జగన్ కి మతి భ్రమించింది. ఏ పదవి లేక పోయినా 10 ఏళ్ళు పవన్ కళ్యాణ్ ప్రతి పక్షంలో ఉన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా జగన్ అసెంబ్లీకి రావట్లేదు. అసూయతో సైకోలా మారిన జగన్ కి వైద్యం అవసరం. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మరియు మండల ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.



## బెయిలుకు ఎక్కువ... జైలుకు తక్కువ: కాసంశెట్టి సుధీర్



శతఘ్ని న్యూస్: ఉరవకొండ, వై.యెస్.జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో పాత్రికేయులు జగన్ రెడ్డితో పవన్ కళ్యాణ్ వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం కుదరదు అన్న విషయంపై మీ స్పందన ఏమిటి అని అడగగా జగన్మోహన్ రెడ్డి వ్యంగ్యంగా చెప్పిన సమాధానం పవన్ కళ్యాణ్ కార్పొరేటర్ కుఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ అని చేసిన విమర్శ జనసేన పార్టీ నాయకులలో బాధను కలగజేసిందని కాసంశెట్టి సుధీర్ పేర్కొన్నారు. కాసంశెట్టి సుధీర్ మాట్లాడుతూ 2019లో జగన్ గెలిచిన తర్వాత అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి 23 సీట్లు ఉండగా టిడిపి నుండి ఒక ఐదో ఆరో సీట్లు వైసిపి లాక్కుంటే తెలుగుదేశం పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా జగన్ చేసిన వ్యాఖ్యలు నిజమైనప్పుడు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు జగన్ ఇటువంటి నీతిపరుడు ప్రజలు తెలుసుకొని 2024 ఎన్నికలలో జగన్ కు కేవలం 11 సీట్లకు పరిమితం చేశారు. ఆరోజున 18 సీట్లు లేకుంటే ప్రతిపక్ష హోదా రాదు అన్న మీరు ఈరోజు 11 సీట్లకే ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటు అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి బెయిల్ కు ఎక్కువ జైలుకు తక్కువ అని సంబోధించారు. పవన్ కళ్యాణ్ స్థాయి మర్చిపోయి దిగజారుడు మాటలు మాట్లాడొద్దు జగన్ అంటూ పవన్ కళ్యాణ్ స్థాయి దేశం గర్వించదగ్గ స్థాయి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 ఎన్నికలలో పవన్ కళ్యాణ్ 21 సీట్లలో పోటీ చేసి 21 సీట్లలో అత్యధికంగా మెజారిటీ సాధించి భారత దేశంలోనే మొట్టమొదటి 100% స్ట్రైక్ రేట్ ఉన్న పార్టీ ఒక్క జనసేన పార్టీ అని జగన్ తెలుసుకోవాలి అని పవన్ కళ్యాణ్ స్థాయిని హోదాని గుర్తించి మీరు మీ పార్టీ నాయకులు సరైన విధంగా గౌరవం ఇవ్వాలని తెలియజేశారు. మీ వైఎస్ఆర్సిపి వ్యవహార శైలి మార్చుకోకపోతే 2029లో ఇంతకంటే తక్కువ ఘోర పరాజయాన్ని చవి చూడాల్సిన పరిస్థితి మీ పార్టీకి రాక తప్పదని మీడియ ముఖంగా తెలియజేశారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 07 మార్చి 2025





